



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం,
ఏప్రిల్ 7, 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## కాల్పుల విరమణకు ఇరాన్ నో!

### హోర్ముజ్ విషయంలో కఠిన వైఖరి.. మధ్యవర్తుల ప్రతిపాదనలకు తిరస్కరణ

**అమెరికాకు 10 షరతులు పెట్టిన ఇరాన్.. ట్రంప్ గట్టి హెచ్చరికలు**

**మరో 24 గంటల గడువు మాత్రమే.. ఇజ్రాయెల్ దాడులతో ఉద్రిక్తతలు**

**కీలక సైనిక నేతల హతం.. పశ్చిమాసియాలో యుద్ధం మరింత తీవ్రం**

దుబాయ్/జెరూసలేం/వాషింగ్టన్: నెలన్నర రోజులుగా ప్రపంచాన్ని అతలాకుతలం చేస్తున్న పశ్చిమాసియా యుద్ధం మరింత తీవ్రతరమయ్యే సంకేతాలు కనిపిస్తున్నాయి. కాల్పులకు 45 రోజుల పాటు విరామం కల్పించేందుకు అమెరికా, ఇరాన్‌లను ఒప్పించాలనే ఉద్దేశంతో ఈజిప్ట, టర్కీ, పాకిస్తాన్ దేశాలు చేసిన మధ్యవర్తిత్వ ప్రయత్నాలు విఫలమయ్యాయి. హోర్ముజ్ జలసంధిని తెరవడం, కాల్పుల విరమణ వంటి ప్రతిపాదనలను ఇరాన్ పూర్తిగా తిరస్కరించింది. ఇరాన్ ప్రభుత్వం

(మిగతా 2వ పేజీలో)

# 2034 వరకు మా ప్రభుత్వమే: సీఎం రేవంత్

**మళ్లీ గడీల పాలనకు అవకాశం లేదని స్పష్టం.. పదేళ్లలో చేయలేని పనులు తాము చేశామని వెల్లడి**

**పార్టీలకతీతంగా అభివృద్ధి చేస్తున్నామన్న వ్యాఖ్య.. 614 కోట్ల పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం**

**ఎస్‌హెచ్‌జీలకు వడ్డీలేని రుణాలు.. ఇళ్ల పత్రాల పంపిణీ.. పాదయాత్ర బంధానికి నిదర్శనమే ఈ సభ: భట్టి**

ఆదిలాబాద్: రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది తమ ప్రభుత్వమేనని, 2034 వరకు ప్రజా ప్రభుత్వం కొనసాగుతుందని ముఖ్యమంత్రి రేవంత్ ధీమా వ్యక్తం చేశారు. మళ్లీ గడీల పాలన రావాలని ప్రజలు కోరుకోవడం లేదని స్పష్టం చేశారు. ఆదిలాబాద్ జిల్లా పిప్రి గ్రామంలో నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడిన సీఎం.. గత పదేళ్లలో చేయలేని అనేక అభివృద్ధి పనులను తమ ప్రభుత్వం తక్కువ సమయంలోనే పూర్తి చేసిందన్నారు. ఇంకా అనేక పనులు మిగిలి ఉన్నాయని, వాటిని కూడా పూర్తి చేస్తామని తెలిపారు. విపక్షాలపై విమర్శలు గుప్పిస్తూ.. ప్రజల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టకుండా ఎప్పుడూ అడ్డంకులు సృష్టించే ధోరణితోనే తిరుగుతున్నారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు ఉంటాయని, అభివృద్ధి విషయంలో అందరినీ కలుపుకొని ముందుకు వెళ్తామని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు లేని

(మిగతా 2వ పేజీలో)




## పాతబస్తీకి వేరే నిబంధనలు అమలవుతున్నాయా?

- ప్రభుత్వంపై బండి సంజయ్ తీవ్ర విమర్శలు
- అక్రమ నిర్మాణాలపై ద్వంద్వ వైఖరి ఆరోపణ
- అధికారులపై దాడులకైనా చర్యలేదని విమర్శ
- రోహింగ్యాలకు సౌకర్యాలపై ప్రశ్నలు
- మమత పాలనపై కూడా బండి సంజయ్ విమర్శలు



హైదరాబాద్: పాతబస్తీలో ఒక విధానం, ఇతర ప్రాంతాల్లో మరో విధానం అమలు చేస్తున్నారా అని కేంద్ర మంత్రి బండి సంజయ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అక్రమ నిర్మాణాల విషయంలో అధికారులు ద్వంద్వ వైఖరి ప్రదర్శిస్తున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. హైదరాబాద్‌లో బెంగాలీ కుటుంబాలతో సమావేశమైన బండి సంజయ్ వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పశ్చిమ బెంగాల్ రాజకీయ పరిస్థితులపై కూడా స్పందిస్తూ మమతా బెనర్జీ పాలనలో శాంతిభద్రతలు దెబ్బతిన్నాయని ఆరోపించారు. చొరబాటుదార్లను

(మిగతా 2వ పేజీలో)



## ధరలపై రాజకీయ రగడ.. రాహుల్‌కు షా కౌంటర్

### పెట్రోల్, డీజిల్‌పై విమర్శలకు ప్రతివాదం

- భారత్‌లో కాదు... పాకిస్థాన్‌లోనే భారీ పెరుగుదల
- పశ్చిమాసియా సంక్షోభ ప్రభావం ప్రపంచవ్యాప్తంగా
- మోదీ నాయకత్వంలో పరిస్థితుల నియంత్రణ: షా
- పుదుచ్చేరి సభలో ప్రతిపక్షంపై వ్యంగ్యాస్త్రాలు
- ప్రజలకు అందుబాటులోనే ఇంధనం: కేంద్రం

## లాకప్‌లో క్రూరహత్యలు.. 9 మందికి ఉరి

**మదురై కోర్టు సంచలన తీర్పు.. తండ్రీ--కుమారులపై అమానుష హింసకు తీవ్ర శిక్ష**

**'అరుదైన కేసు'గా పేర్కొన్న న్యాయస్థానం.. మృతుల కుటుంబాలకు రూ.1.40 కోట్లు పరిహారం**

**దేశ చరిత్రలో తొలిసారి ఇంతమందికి ఉరి.. కీలకంగా మారిన మహిళా కానిస్టేబుల్ వాంగ్మూలం**



చెన్నై/అమరావతి: తమిళనాడులో దేశవ్యాప్తంగా కలకలం రేపిన తండ్రీ–కుమారుల లాకప్ డెత్ కేసులో మదురై అదనపు జిల్లా సెషన్స్ కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఈ కేసులో దోషులుగా తేలిన 9 మంది పోలీసులకు ఉరిశిక్ష విధించింది. శాంతి భద్రతలను కాపాడాల్సిన పోలీసులే చట్టాన్ని ఉల్లంఘించి అమానుషంగా హింసించి ఇద్దరిని హత్య చేయడం 'అరుదైన కేసు'గా న్యాయస్థానం పేర్కొంది. మృతుల కుటుంబాలకు రూ.1.40 కోట్లు పరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశించింది. దేశ న్యాయ చరిత్రలో

(మిగతా 2వ పేజీలో)



## అణుశక్తిలో భారత్ ఘనత!

- కల్పాక్కంలో పీఎఫ్‌బీఆర్ కీలక ఘట్టం
- అణు కార్యక్రమం రెండో దశలో ముందడుగు
- శాస్త్రవేత్తల ప్రతిభకు నిదర్శనమని ప్రశంస
- దేశీయ సాంకేతిక సామర్థ్యానికి గుర్తింపు
- థోరియం వినియోగానికి మార్గం సుగమం
- మూడో దశ అణు కార్యక్రమానికి బాటలు
- స్వయం సమృద్ధి వైపు భారత్ అడుగు

### మహిళల భద్రతపై కేంద్రంపై

## రాహుల్ విమర్శలు



- 'విన్నపాలు పట్టించుకోని ప్రభుత్వం' ఆరోపణ
- ఓఎన్‌సీల పనితీరుపై ప్రశ్నలు
- మహిళలకు సహాయం అందడంలేదని ఆవేదన
- నిధుల వినియోగంపై సందేహాలు
- పార్లమెంటులోనూ అంశం ప్రస్తావన
- భద్రత ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత అన్న రాహుల్

## పండ్ల మార్కెట్ భూములపై ప్రభుత్వ దృష్టి?

- రైతుల ప్రయోజనాలపై సందేహాలు: హరీశ్‌రావు
- కోహెడ మార్కెట్ భూములపై కన్నేశారన్న ఆరోపణ
- భూముల విక్రయాలపై ప్రభుత్వంపై విమర్శలు



# అఖిలభారత సైనిక్ ప్రవేశ పరీక్షలో మెరిసిన గిరిజన ముత్యం

## కేరళలోని రాజు డేవిస్ అంతర్జాతీయ సైనిక్ పాఠశాలలో సీటు
## కేతావత్ గౌతమ్ ను అభినందించిన తల్లిదండ్రులు గ్రామస్తులు







చందంపేట ఏప్రిల్ 06 వార్త మిర్రర్: అఖిలభారత సైనిక్ ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి కేరళలోని త్రిశూర్ జిల్లా మాల లో రాజు డేవిస్ అంతర్జాతీయ సైనిక్ పాఠశాలలో సీటు సాధించిన కేతావత్ గౌతమ్. వివరాల్లోకి వెళ్తే దేవరకొండ నియోజకవర్గం చందంపేట మండలం యాపలబాయి తండ (రేకుల గడ్డ) గ్రామానికి చెందిన కేతావత్ కస్నా కుమారుడు కేతావత్ గౌతమ్ ఇటీవల ప్రకటించిన ఆలిండియా సైనిక్ పాఠశాల పరీక్ష ఫలితాల్లో 23వ వేల ర్యాంకును సాధించడం జరిగింది. నీ ఉత్తీర్ రాధా సాధించినందుకు గాను గ్రామస్తులు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి తల్లిదండ్రులు మాట్లాడుతూ ఈ విషయం యావత్ కుటుంబానికి, పాఠశాలకు, గ్రామానికి మరియు సమాజానికి ఎంతో గర్వకారణం మరియు ఆనందదాయకం. అతని కఠోర శ్రమ, అంకితభావం మరియు పట్టుదల ఈ అద్భుతమైన విజయాన్ని సాధించిపెట్టాయి.ఈ అద్భుతమైన విజయానికి గౌతమ్‌కు అభినందనలు.ఈ ప్రయాణంలో అతనికి మద్దతునిచ్చిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మరియు శ్రేయోభిలాషులకు మా శుభాకాంక్షలు. భవిష్యత్తులో అతను మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించి, మరింత కీర్తిని తీసుకురావాలని ఆశిస్తున్నాము అని తెలిపారు.

# ధరలపై రాజకీయ రగడ... రాహుల్‌కు షా కౌంటర్

### పెట్రోల్, డీజిల్‌పై విమర్శలకు ప్రతివాదం
### భారత్‌లో కాదు... పాకిస్థాన్‌లోనే భారీ పెరుగుదల
### పశ్చిమాసియా సంక్షోభ ప్రభావం ప్రపంచవ్యాప్తంగా
### మోదీ నాయకత్వంలో పరిస్థితుల నియంత్రణ: షా
### పుదుచ్చేరి సభలో ప్రతిపక్షంపై వ్యంగ్యాస్త్రాలు
### ప్రజలకు అందుబాటులోనే ఇంధనం: కేంద్రం స్పష్టం



పుదుచ్చేరి: దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేస్తున్న విమర్శలకు కేంద్ర మంత్రి అమిత్ షా ఘాటుగా ప్రతిస్పందించారు. ధరల పెరుగుదల నిజమేనని అంగీకరించిన ఆయన... అది భారత్‌లో కాదని, పాకిస్థాన్‌లోనని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఈ విషయాన్ని రాహుల్ గమనించాలని సూచించారు. పుదుచ్చేరిలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో మాట్లాడిన అమిత్ షా, పశ్చిమాసియా సంక్షోభం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఇంధన కొరత ఏర్పడిందన్నారు. అనేక దేశాల్లో ధరలు భారీగా పెరిగాయని, కొన్ని దేశాలు వర్క్ ఫ్రం హోమ్ విధానాన్ని అమలు చేయాల్సి వచ్చిన పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా భారత్ సమర్థవంతంగా వ్యవహరించిందని షా పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో యుద్ధ పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొని, ఇంధన సరఫరాను నిరంతరంగా కొనసాగించగలిగామని అన్నారు. పెట్రోలియం ఉత్పత్తులు ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని, ధరలను స్థిరంగా ఉంచగలిగామని వివరించారు. రాహుల్ గాంధీ ఆరోపణలను ప్రస్తావిస్తూ... "పెట్రోల్ ధరలు రూ.458, డీజిల్ ధరలు రూ.520కి చేరాయి అనడం నిజమే. కానీ ఆ పెరుగుదల భారత్‌లో కాదు... పాకిస్థాన్‌లో జరిగింది" అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. అలాగే, పుదుచ్చేరి అభివృద్ధిపై కూడా షా మాట్లాడారు. తమ కూటమికి ప్రజలు భారీ మెజారిటీ ఇస్తే రాష్ట్రాభివృద్ధికి మరింత కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కేంద్రం సహకారంతో పుదుచ్చేరిని అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని తెలిపారు.

## మహిళల భద్రతపై కేంద్రంపై రాహుల్ విమర్శలు

**'విన్నపాలు పట్టించుకోని ప్రభుత్వం' ఆరోపణ**
**ఓఎస్‌సీల పనితీరుపై ప్రశ్నలు**
**మహిళలకు సహాయం అందడంలేదని ఆవేదన**
**నిధుల వినియోగంపై సందేహాలు**
**పార్లమెంటులోనూ అంశం ప్రస్తావన**
**భద్రత ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత అన్న రాహుల్**



దిల్లీ: గృహహింస, వేధింపులకు గురైన మహిళలకు సహాయం చేయాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఏక పరిష్కార కేంద్రాల పనితీరుపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కేంద్రాలు సమర్థవంతంగా పనిచేయడం లేదని, సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. మోదీ ప్రభుత్వం ఎవరి మాటా వినడం లేదని రాహుల్ విమర్శించారు. మహిళల భద్రత అనేది కేవలం ఒక పథకం కాదని, అది ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత అని స్పష్టం చేశారు. హింస నుంచి తప్పించుకుని సహాయం కోసం వచ్చే మహిళలకు తగిన సేవలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఓఎస్‌సీల వద్ద సిబ్బంది కొరత, సేవల లోపాలపై దేశవ్యాప్తంగా ఫిర్యాదులు ఉన్నాయని పేర్కొన్నారు. అయినప్పటికీ వాటిని ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. ప్రతి ఐదుగురు మహిళల్లో ముగ్గురికి సహాయం అందడం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మహిళా-శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ కేటాయించిన నిధుల్లో చాలా తక్కువ భాగం మాత్రమే ఈ కేంద్రాలకు వెళ్తోందని రాహుల్ అన్నారు. ప్రతి వంద రూపాయల్లో కేవలం 60 పైసలు మాత్రమే ఖర్చవుతున్నాయన్న విషయాన్ని ప్రస్తావించారు. ఈ అంశాన్ని గత నెల పార్లమెంటు ప్రశ్నోత్తరాల సమయంలో కూడా లేవనెత్తినట్లు తెలిపారు. దీనికి కేంద్ర మహిళా-శిశు అభివృద్ధి శాఖ సహాయ మంత్రి సమాధానం ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. కేంద్రం సమాధానంలో ఈ కేంద్రాలు 'మిషన్ శక్తి'లో భాగమని, 2015 ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు లక్షలాది మహిళలకు సేవలు అందించినట్లు పేర్కొంది. అయితే ఈ కేంద్రాల అమలు బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంతాలదేనని స్పష్టం చేసింది.

## ఇది భారతదేశం గర్వించదగిన రోజు: ప్రధాని మోదీ



భారత అణుశక్తి కార్యక్రమంలో మరో చారిత్రక అధ్యాయం లిఖితమైంది. తమిళనాడులోని కల్పాక్కంలో ఏర్పాటు చేసిన ప్రోటోటైప్ ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్ సోమవారం క్రిటికాలిటీని సాధించింది. దేశీయ అణు కార్యక్రమం రెండో దశలో ఇది అత్యంత కీలకమైన ముందడుగు. ఈ చారిత్రక విజయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఇది దేశానికి గర్వకారణమని, మన శాస్త్రవేత్తలు, ఇంజనీర్లకు అభినందనలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ స్పందిస్తూ, "భారత పౌర అణు ప్రస్థానంలో ఇదొక చారిత్రక ఘట్టం. పూర్తిగా దేశీయంగా రూపొందించి, నిర్మించిన ఈ అడ్వాన్స్‌డ్ రియాక్టర్ క్రిటికాలిటీని సాధించడం మన శాస్త్రీయ సామర్థ్యానికి, ఇంజనీరింగ్ నైపుణ్యానికి నిదర్శనం" అని ప్రశంసించారు. ఈ రియాక్టర్ వినియోగించుకున్న ఇంధనం కంటే ఎక్కువ ఇంధనాన్ని ఉత్పత్తి చేయగలదని, ఇదే దీని ప్రత్యేకత అని ఆయన వివరించారు. ఈ విజయంతో దేశ అణు కార్యక్రమం మూడో దశకు మార్గం సుగమం అయిందని ప్రధాని పేర్కొన్నారు. మన దేశంలో అపారంగా ఉన్న థోరియం నిల్వలను సద్వినియోగం చేసుకోవడంలో ఇదొక నిర్ణయాత్మకమైన ముందడుగు అని ఆయన అభివర్ణించారు. ఈ విజయం వెనుక ఉన్న శాస్త్రవేత్తలు, ఇంజనీర్ల కృషిని కొనియాడుతూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ పరిణామంతో అణు ఇంధన రంగంలో భారత్ స్వయం సమృద్ధి దిశగా మరో పెద్ద అడుగు వేసినట్లయింది.

## బంజారా నేతలతో కల్వకుంట్ల కవిత భేటీ.. తన పార్టీకి అండగా ఉండాలని విన్నపం



తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త సమీకరణాలకు తెరలేపుతూ, ఈ నెల 25న కొత్త రాజకీయ పార్టీని ప్రకటించబోతున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన వ్యూహాలకు పదును పెడుతున్నారు. అన్ని వర్గాల మద్దతు కూడగట్టే పనిలో భాగంగా, ఈరోజు ఆమె హైదరాబాద్‌లో బంజారా సామాజిక వర్గ ప్రముఖులతో భేటీ అయ్యారు. రిటైర్డ్ అడిషనల్ డీజీ డీటీ నాయక్ నివాసానికి వెళ్లిన కవిత... ఆయనతో పాటు పలువురు బంజారా ప్రముఖులతో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. తన కొత్త రాజకీయ ప్రయాణానికి మద్దతు తెలపాలని ఈ సందర్భంగా ఆమె వారిని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మంత్రివర్గంలో బంజారాలకు ప్రాతినిధ్యం లేకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఆ సామాజిక వర్గానికి జరుగుతున్న అన్యాయమని ఆమె పేర్కొన్నారు. తమ పార్టీలో బంజారాలకు తగిన ప్రాధాన్యత ఇస్తామని, వారి అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రముఖుల నుంచి సలహాలు, సూచనలు కోరుతున్నామని కవిత అన్నారు. ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలనుకునే బంజారా యువతను, నేతలను తమ పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తున్నట్లు కవిత పిలుపునిచ్చారు.



## ఢిల్లీ అసెంబ్లీ వద్ద కలకలం.. పూలబొకేలతో హడలగొట్టిన ఆగంతుకుడు

ఢిల్లీ అసెంబ్లీ ప్రాంగణంలో సోమవారం ఓ విచిత్ర ఘటన కలకలం రేపింది. కారుతో వేగంగా దూసుకొచ్చిన ఓ ఆగంతకుడు భద్రతా వలయాన్ని ఛేదించి లోపలికి ప్రవేశించి, గేటు వద్ద ఓ పూల బొకే పెట్టాడు. అనంతరం స్పీకర్ కార్యాలయం వద్ద మరో బొకే ఉంచి, ఆయన వాహనంపై సిరా చల్లి పరారయ్యాడు. ఈ అనూహ్య ఘటనతో భద్రతా సిబ్బంది ఒక్కసారిగా అప్రమత్తమయ్యారు. వివరాల్లోకి వెళితే, సోమవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఉత్తరప్రదేశ్ రిజిస్ట్రేషన్ నంబరున్న టాటా సియెరా కారులో వచ్చిన వ్యక్తి, వీఐపీల కోసం ఉద్దేశించిన గేట్ నంబర్ 2 వద్ద బ్యారికేడ్‌ను బలంగా ఢీకొట్టి లోపలికి చొరబడ్డాడు. సీఆర్పీఎఫ్ సిబ్బంది కాపలా ఉన్నప్పటికీ కారు వేగానికి బ్యారికేడ్ పక్కకు తొలిగింది. కారును ఆపిన డ్రైవర్, గేటు వద్ద పూల బొకే ఉంచాడు. ఆపై స్పీకర్ విజేందర్ గుప్తా కార్యాలయం వైపు వెళ్లి, ఆయన వాహనంపై సిరా చల్లి, అక్కడ మరో బొకే పెట్టి కారులో వేగంగా వెళ్లిపోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. గాలింపు చర్యలు చేపట్టి, కొన్ని గంటల్లోనే నిందితుడు సరబ్జీత్ సింగ్‌ను అరెస్టు చేశారు. ఉత్తర ఢిల్లీలోని రూప్ నగర్‌లో కారును స్వాధీనం చేసుకున్నారు. బాంబ్ స్క్వాడ్ బృందాలు బొకేలను తనిఖీ చేయగా, వాటిలో ఎలాంటి పేలుడు పదార్థాలు లేవని తేల్చారు. ఇటీవల అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సమయంలో బాంబు బెదిరింపులు వచ్చిన నేపథ్యంలో ఈ ఘటన జరగడం భద్రతా వైఫల్యంపై తీవ్ర చర్చకు దారితీసింది. ఘటనపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

## లాలపేట్‌లో గుర్తు తెలియని వ్యక్తి మృతి



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 4 : లాలాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని లాలాపేట్ రోడ్డులో రామ్ థియేటర్ సమీపంలో ఓ గుర్తు తెలియని వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది.శనివారం మధ్యాహ్నం సుమారు 3.30 గంటల సమయంలో స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతుడి వయస్సు సుమారు 50--60 సంవత్సరాల మధ్య ఉండవచ్చని పోలీసులు తెలిపారు. చుట్టుపక్కల ప్రాంతాల్లో విచారణ చేపట్టినా అతని వివరాలు ఇంకా తెలియరాలేదు.అయితే అదే రోజు ఉదయం నుంచి ఆ వ్యక్తి ఆ ప్రాంతంలో తిరుగుతూ కనిపించాడని, ఎండ తీవ్రత కారణంగా అలసటతో అక్కడే పడుకుని మృతి చెందినట్టు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధి హాస్పిటల్ కు తరలించి, కేసును దర్యాప్తు చేస్తున్నారు.

## బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు :: ప్రజలకు సేవే లక్ష్యం: సీనియర్ నాయకుడు అడికె రాజు



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 6 : భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ సీనియర్ నాయకుడు అడికె రాజు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన నగరంలో మాట్లాడుతూ దేశ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే బీజేపీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రధాని నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందని అన్నారు. ప్రజల ఆశయాలను నెరవేర్చేందుకు బీజేపీ నిరంతరం కృషి చేస్తుందని, పార్టీ సిద్ధాంతాలు ప్రతి కార్యకర్తకు మార్గదర్శకమని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రజల మద్దతుతో మరింత బలంగా ముందుకు సాగుతామని ఆశాభావం వ్యక్తం చేశారు.

## బీజేపీ ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు రజక సంఘం స్టేట్ కన్వీనర్ కొన్నే సంపత్



సికింద్రాబాద్, ఏప్రిల్ 6 (వార్త మిర్రర్): భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకుడు, రజక సంఘం స్టేట్ కన్వీనర్ కొన్నే సంపత్ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ పురోగతి మరియు ప్రజల సంక్షేమమే బీజేపీ ఆవిర్భావ లక్ష్యమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సేవ చేయడం బీజేపీ సిద్ధాంతమని, ప్రతి కార్యకర్త ప్రజాసేవలో ముందుండాలని సూచించారు. భవిష్యత్తులో కూడా ప్రజల విశ్వాసంతో పార్టీ మరింత బలపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు, రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షురాలు, మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు.

## 2034 వరకు మా ప్రభుత్వమే: సీఎం రేవంత్

ప్రాంతాలను కూడా అభివృద్ధి చేస్తున్నామని సీఎం తెలిపారు. బోథ్, నిర్మల్ ప్రాంతాల్లో విద్యాసంస్థలు మంజూరు చేసినట్లు గుర్తుచేశారు. పార్టీలు చూడకుండా ప్రజల కష్టాలను దృష్టిలో పెట్టుకుని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. బాసర జ్ఞాన సరస్వతి ఆలయ అభివృద్ధికి రూ.225 కోట్లు కేటాయించామని, అవసరమైతే మరిన్ని నిధులు ఇస్తామని తెలిపారు. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత--చేవెళ్ల ప్రాజెక్టును పునఃప్రారంభిస్తామని, ఆదిలాబాద్‌లో విమానాశ్రయ నిర్మాణానికి జూన్ 2 నాటికి శంకుస్థాపన చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంపై మాట్లాడిన సీఎం.. రూ.22,500 కోట్లతో లక్షల ఇళ్లను మంజూరు చేసినట్లు చెప్పారు. ఇప్పటికే వేల కోట్ల రూపాయలు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి భారీగా ఖర్చు చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రూ.614 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీలేని రుణాలు పంపిణీ చేయగా, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పత్రాలు అందజేశారు. డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. పిప్రిలో సభ నిర్వహణ సీఎం ఆలోచన అని తెలిపారు. పాదయాత్ర సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు ఈ సభ నిదర్శనమన్నారు. ప్రజలతో ఏర్పడిన అనుబంధాన్ని కొనసాగిస్తూ ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తోందని పేర్కొన్నారు.

## పాతబస్తీకి వేరే నిబంధనలు అమలవుతున్నాయా?

ఓటు బ్యాంకుగా మార్చుకుంటున్నారని విమర్శించారు. బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా వచ్చిన వారికి ప్రోత్సాహం ఇస్తున్నారని, రోహింగ్యాలకు రేషన్ కార్డులు, ఓటరు కార్డులు ఇస్తున్నారని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్‌లో కూడా ఇలాంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయని, ముఖ్యంగా పాతబస్తీలో బెంగాలీ కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. అక్రమ నిర్మాణాలను కూల్చేందుకు వెళ్లిన జీహెచ్ఎంసీ అధికారులు, పోలీసులపై దాడులు జరిగినా చర్యలు తీసుకోవడం లేదని ఆయన విమర్శించారు. మజ్లిస్ నేతలు అడ్డుకున్నా కేసులు నమోదు చేయలేదని ఆరోపించారు. మరోవైపు ఇతర ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలను అడ్డుకున్న భాజపా కార్యకర్తలపై, పేదలపై లాఠీచార్జ్ చేసి కేసులు నమోదు చేస్తున్నారని అన్నారు. ఈ విధంగా ప్రభుత్వం రెండు విధాలుగా వ్యవహరిస్తోందని విమర్శించారు. పాతబస్తీలో జరుగుతున్న దాడులపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. లేకపోతే పరిస్థితులు అదుపు తప్పే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

## పండ్ల మార్కెట్ భూములపై ప్రభుత్వ దృష్టి?

హైదరాబాద్: హైదరాబాద్ శివారులోని కోహెడ పండ్ల మార్కెట్ భూములపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించిందని, వాటిని విక్రయించే యత్నం జరుగుతోందని బీఆర్ఎస్ నేత ఆరోపించారు. ముఖ్యమంత్రి ఎక్కడ భూములున్నా వాటిని అమ్మేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని విమర్శించారు. రంగారెడ్డి జిల్లా కోహెడలోని పండ్ల మార్కెట్ స్థలాన్ని హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి కలిసి పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన ప్రభుత్వ నిర్ణయాలు రైతుల ప్రయోజనాలను కాపాడేలా ఉండాలని, దళారుల కోసం కాకుండా వ్యవసాయ రంగ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఉండాలని సూచించారు. గతంలో ఈ మార్కెట్ నిర్మాణం కోసం భూసేకరణ చేపట్టి రైతులకు రూ.10 కోట్లు పరిహారం అందించామని గుర్తుచేశారు. ప్రపంచంలోనే అత్యాధునిక సదుపాయాలతో పండ్ల మార్కెట్‌ను ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. దాదాపు రూ.వెయ్యి కోట్ల వ్యయంతో సమగ్ర ప్రాజెక్టు నివేదికను రూపొందించి, రాబోయే వందేళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మార్కెట్‌కు రూపకల్పన చేసినట్లు చెప్పారు.

# ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## - ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి





కల్వకుర్తి ఏప్రిల్ 6 వార్త మిర్రర్ ప్రతినిధి:- భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఊర్కొండ మండలంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం మండల అధ్యక్షులు రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో హనుమాన్ కమాన్ వద్ద జెండాను ఆవిష్కరించారు. ఈ ఆవిర్భావ దినోత్సవానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ దొంగల పాలన కూలిపోవడం ఖాయమని, కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జనార్దన్ రెడ్డి అన్నారు. అనంతరం పండ్ల పంపిణీ చేశారు. పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి పలు అంశాల పై చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు లక్ష్మారెడ్డి, మాజీ మండల అధ్యక్షులు ఆంజనేయులు,ప్రధాన కార్యదర్శి లు పరుశరామ్,బ్రహ్మాచారి ,ఉపాధ్యక్షులు సందీప్ కుమార్, శివ శ్రీను శ్రీను వెంకటరెడ్డి సుందర్ రెడ్డి బుచ్చన్న, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సింగారావుపేట లో ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 6

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం సింగారావు పేట గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం భూత్ అధ్యక్షులు పుప్పాల రాజారెడ్డి పార్టీ జెండా ఎగుర వేశారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ.. జన సంగ్ నుంచి 1980, ఏప్రిల్ 6న శ్యాంప్రసాద్ ముఖర్జీ, దిందయాల్ ఉపాధ్యాయ, అటల్ బిహారి వాజ్‌పేయి, ఎల్కే అద్వాని ఆధ్వర్యంలో బీజేపీగా అవతరించిందన్నారు. అప్పుడు ఇద్దరు ఎంపీలతో మొదలైన బీజేపీ వరుసగా మూడవసారి అధికారంలోకి రావడం జరిగిందనీ, ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీగా ఆవిర్భవించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వేణు, పార్టీ సభ్యులు అరవింద్ దేశెట్టి,సతీష్ కునుమల, అనిల్, గంగారెడ్డి నల్ల, శేషి అడుమల తదితరులు పాల్గొన్నారు.



# మల్టీడిసిప్లినరీ జ్ఞానం -- భవిష్యత్తు నిర్మాణానికి దారి

## - జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ సర్టిఫికేట్ అందుకున్న వృక్ష శాస్త్ర అధ్యాపకులు



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 6

ఎస్.ఆర్.ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ (అటానమస్) కరీంనగర్, తెలుగు విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్ శిక్షణ కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది. ఈ సందర్భంగా కోర్సును పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికేట్‌లను అందజేశారు. ఈ కార్యక్రమానికి తెలుగు విభాగాధిపతి బూర్ల చంద్రశేఖర్ అధ్యక్షత వహించి, అధ్యాపకులకు స్వయంగా సర్టిఫికేట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జర్నలిజం సమాజానికి అద్దం వంటిదని, సమాజంలో జరుగుతున్న పరిణామాలను నిజాయితీగా ప్రజలకు తెలియజేయడం జర్నలిస్టుల ప్రధాన బాధ్యత అని తెలిపారు. ఈ సందర్భంగా కోర్సు పూర్తి చేసుకున్న డాక్టర్ పడాల తిరుపతి, డాక్టర్ బుంగా తిరుపతి, అధ్యాపకులను అభినందిస్తూ, మాస్ కమ్యూనికేషన్ రంగం ప్రస్తుత కాలంలో విస్తృత అవకాశాలను అందిస్తున్నదని తెలిపారు. ఈ కోర్సు ద్వారా విద్యార్థులు రచనా నైపుణ్యాలు, వాక్చాతుర్యం, సమాచార ప్రసార నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటారని పేర్కొన్నారు. అలాగే వృక్షశాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ టి. శ్రీనివాస్ మాట్లాడుతూ, బోటనీ విభాగానికి చెందిన డాక్టర్ పడాల తిరుపతి, డాక్టర్ బుంగా తిరుపతి వంటి అధ్యాపకులు జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ వంటి విభిన్న రంగాల్లో కూడా శిక్షణ పొందడం ఎంతో ప్రశంసనీయమని అన్నారు. ప్రస్తుత కాలంలో బహుళశాఖల జ్ఞానం ఎంతో అవసరమని, ఈ విధమైన జ్ఞానం విద్యార్థులకు అన్ని కోణాల్లో భవిష్యత్తును రూపుదిద్దుకోవడానికి ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అన్ని విషయాల్లో అవగాహన పెంపొందించుకుంటూ ముందుకు సాగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వృక్షశాస్త్ర విభాగ సహాయ ఆచార్యులు డాక్టర్ రౌతు రాధాకృష్ణ, డాక్టర్ మహమ్మద్ తాహిర్ హుస్సేన్, డా. కందుకూరి కళాజ్యోతి, డాక్టర్ ఆసంపల్లి స్వరూప రాణి, డాక్టర్ మహమ్మద్ తాజుద్దీన్ పాల్గొన్నారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని సర్టిఫికేట్‌లు అందుకున్న అధ్యాపకులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

# ఆలిండియా సైనిక్ స్కూల్ లో సీటు సాధించిన విజ్ డమ్ స్కూల్ విద్యార్థి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 6

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని విజ్ డమ్ ఉన్నత పాఠశాల కు చెందిన పడకంటి ఓంకార్ (వ/ గోవర్ధన్ ) అనే విద్యార్థి జనవరి 18 తేదీన జరిగిన ప్రవేశ పరీక్ష లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి మార్చి 5 న వెలువడిన మొదటి రౌండు ఫలితాలలోనే ఆలిండియా సైనిక్ ప్రవేశ పరీక్ష లో ఉత్తమ ర్యాంక్ సాధించి సైనా ఇంటర్నేషనల్ సైనిక్ స్కూల్ మధ్యప్రదేశ్ లో సీటు సాధించాడు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి మొదటి రౌండ్ లోనే సీటు సాధించిన ఓంకార్ ను సన్మానించి మాట్లాడారు. నర్సరీ నుండి నేటి వరకు మా పాఠశాలలోనే విద్యనభ్యసించిన విద్యార్థి సైనిక్ స్కూల్ సీట్ సాధించడం గర్వకారణం అని, సైనిక్ స్కూల్స్ అంటే భారతదేశంలో రక్షణ దళాలలో చేరాలని ఆశించే విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక విద్యాసంస్థలు, ఈ పాఠశాలల్లో విద్యార్థులకు మంచి విద్యతో పాటు క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేసే విధంగా శిక్షణ ఇస్తారు. ఇక్కడ చదివిన విద్యార్థులు భవిష్యత్తులో ఎన్ డి ఏ ద్వారా ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్‌లో చేరేందుకు మంచి అవకాశాలను పొందుతారు. అందువల్ల ఈ పాఠశాలలు దేశ సేవకు విద్యార్థి దశ నుంచి సిద్ధం చేసే ముఖ్యమైన సంస్థలుగా గుర్తింపు పొందాయని, వాటిలో మా పాఠశాలకు చెందిన విద్యార్థి చేరడం అభినందనీయం అని అన్నారు. ఓంకార్ ను డైరెక్టర్ నివేదిత రెడ్డి, ఉపాధ్యాయ బృందం అభినందించారు.



# భూపతిపూర్ లో ఘనంగా బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 6

బీజేపీ పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో అధ్యక్షులు బొడ్డుపెల్లి జగన్ పార్టీ జెండా ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ని ఉద్దేశించి తాజా మాజీ భూపతిపూర్ పాక్స్ చైర్మన్ ఏనుగు ముత్యంరెడ్డి మాట్లాడుతూ డా.శ్యాం ప్రసాద్ ముఖర్జీ, పండిత్ దీందయాల్ ఉపాధ్యాయ సిద్ధాంతాల స్ఫూర్తితో ఏకాత్మ మానవతావాదం, అత్యోదయ సిద్ధాంతంతో దేశాభివృద్ధికి శ్రమిస్తూ ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ అవతరించిందని మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో భూపతిపూర్ బీజేపీ పార్టీ వార్డ్ మెంబర్లు మంత్రి కొమరయ్య, ఏనుగు హరిత గంగారెడ్డి, గుగ్గిళ్ల రమ్య రాజశేఖర్, నాయకులు మంగళహారపు లక్ష్మీనారాయణ, తిప్పిరెడ్డి రాజశేఖర్, జక్కుల పురుషోత్తం, చిట్టెటి రఘునందన్, మూడపెల్లి రాజకుమార్, సిలివేరి జలంధర్, కటుకం రంజిత్, మచ్చ విజయ్, ఎల్లల రాజేష్, వాసాల రంజిత్, తదితరులు పాల్గొన్నారు.





## బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు అన్నదాన కార్యక్రమం ..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :యువజన భక్తమండలి కమిటీ ఖాజాగూడ విలేజ్ లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎం ఆర్ పి ఎస్ గ్రామ అధ్యక్షులు ఎం రాజేష్ గ్రామ పెద్దలు బి ఈశ్వరయ్య, కే రాజు, ఎం సుధాకర్, డి అరుణ్, ఆర్ నరేష్, ఎన్ నరేష్, డి వినోద్, డి బాలకృష్ణ కమిటీ సభ్యులు అందరూ పాల్గొని బాబు జగ్జీవన్ రావ్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా జయంతి వేడుకల ను నిర్వహించారు. అనంతరం.అన్నదాన కార్యక్రమం ను పెద్ద ఎత్తున నిర్వహించారు.



## గుడ్ లైఫ్ పాలిక్లినిక్ ను ప్రారంభోత్సవం చేసిన మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్...

కొండాపూర్ వార్త మిర్రర్ : కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ ఏ-బ్లాక్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన గుడ్ లైఫ్ పాలిక్లినిక్ ను కొండాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ హమీద్ పటేల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా గుడ్ లైఫ్ పాలిక్లినిక్ వైద్యులు డా. యం. ప్రశాంత్, డా. కే. కార్తీక్ ల కు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బస్తీలలో నివసించే పేద ప్రజలకు సమీపంలోనే నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం చాలా ఆనందకరమైన విషయమని తెలిపారు. ఆర్థికంగా బలహీన వర్గాల వారు పెద్ద ఆసుపత్రులకు వెళ్లలేని పరిస్థితుల్లో, ఇలాంటి పాలిక్లినిక్‌లు వారికి ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ గుడ్ లైఫ్ పాలిక్లినిక్‌లో అనుభవజ్ఞులైన వైద్యులు సేవలందించనున్నారన్నారు. జనరల్ ఫిజీషియన్‌తో పాటు పిల్లల వైద్యులు, మహిళల ఆరోగ్య నిపుణులు (గైనకాలజిస్ట్), మరియు ఇతర స్పెషలిస్టులు కూడా అందుబాటులో ఉండనున్నారన్నారు. తక్కువ ఖర్చుతో పరీక్షలు, మందులు అందించే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారన్నారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ తో బాటుగా సీనియర్ నాయకులు నాగరాజు, సయ్యద్ ఉస్మాన్, షేక్ ఇమామ్, షేక్ జలీల్, సయ్యద్ ఘని, మంగలి కృష్ణ, సంజు, సయ్యద్ అమీనుద్దీన్, నదీమ్, సంతోష్, విజయ్ కుమార్, అబ్దుల్ రజాక్, హనుమంతు రావు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కల్వకుర్తి ఏప్రిల్ 6 వార్త మిర్రర్ ప్రతినిధి:-

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని కుర్మిద్ద గ్రామంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం బస్టాండ్ వద్ద బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో గ్రామం సర్పంచ్ పుల్లగుర్ల కృష్ణా రెడ్డి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ దొంగల పాలన కూలిపోవడం ఖాయమని, కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## హఫీజ్ పేట్ డివిజన్‌లో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ హఫీజ్ పేట్ బీ.ఎల్. వై.హోమ్స్ వద్ద బీజేపీ హఫీజ్ పేట్ డివిజన్ కంటెస్టడ్ కార్పొరేటర్ బోయిని అనూష మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమాని నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరణతో పాటు ప్రజలకు సేవగా చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, శేర్లింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవి కుమార్ యాదవ్ పాల్గొని జండా ఆవిష్కరణ మరియు హఫీజ్ పేట్ చెరువు వద్ద, మాధవ్ నగర్ కాలనీ వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రాలను ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా వారు కార్యకర్తలను ఉద్దేశించి భారతీయ జనతా పార్టీ ప్రపంచంలోనే అత్యంత ఎక్కువ సభ్యత్వం కలిగిన పార్టీ సిద్ధాంతాలు మరియు పార్టీ ప్రధాన లక్ష్యాలపై సుదీర్ఘంగా ప్రసంగించారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు నాగుల గౌడ్, జిల్లా కార్యదర్శి మాణిక్ రావు, మనోహర్, శ్రీశైలం కురుమ, డివిజన్ అధ్యక్షులు జితేందర్, సీనియర్ నాయకులు రవి గౌడ్, వరప్రసాద్, శ్రీధర్ రావు, శ్రీనివాస్ యాదవ్, పవన్, సలీం, పద్మ, జగన్ గౌడ్, మనోజ్ యాదవ్, విజేందర్, సుబ్బారావు, కుమార్, రమేష్, రామారావు, నరసింహ, శివ పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువత సరైన దిశలో నడిచేందుకు క్రీడలు దోహదపడతాయి

## ..మాజీ మంత్రి జీవన్ రెడ్డి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 5

దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే దాగి ఉందని ఆ యువత సరైన దిశలో నడిపించాలంటే క్రీడలు అత్యంత అవసరమని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. సోమవారం రాయికల్ పట్టణంలో ఏర్పాటు చేసిన ధ్రువ బాక్స్ క్రికెట్, ఇండోర్ షటిల్ కోర్టును ప్రారంభించి క్రీడా పోటీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు వెళ్లకుండా, విద్యార్థులు మొబైల్ ఫోన్లకు అలవాటు కాకుండా నిర్వాహకులు, జీవన్ ఏర్పాటు చేసిన బాక్స్ క్రికెట్, షటిల్ క్రీడలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. క్రీడలు కేవలం శారీరక దృఢత్వానికే కాదు, మానసిక ధైర్యం, క్రమశిక్షణ, జట్టు భావన, నాయకత్వ నైపుణ్యాలకు పునాది వేస్తాయి అని పేర్కొన్నారు. మైదానంలో చెమటోడ్చే యువతే జీవితంలో విజయం సాధిస్తారని, క్రీడల వైపు మళ్లిన యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండటమే కాదు, సమాజానికి ఆదర్శంగా నిలుస్తారన్నారు. క్రీడల్లో గెలుపు-ఓటములు సహజమని, కానీ క్రీడాస్ఫూర్తితో పోటీ పడటమే అసలైన విజయం అని యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కట్కం



రవీంధర్, మాజీ జెడ్పీ చైర్మన్ దావ వసంత, యాజమాన్యం అనుమండ్ల జీవన్, మున్సిపల్ వైస్ చైర్మన్ తురగ సౌజన్య, కౌన్సిలర్లు రాకేష్, ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్, నాయకులు గోపి రాజారెడ్డి, మ్యాకల రమేష్, తురగ శ్రీధర్, మచ్చ శేఖర్, ఎలిగేటి అనిల్, బాపురపు నరసయ్య, బత్తిని భూమయ్య, కట్కం కళ్యాణ్, మున్ను, భూమేష్, కడకుంట్ల నరేష్, నాగరాజు, నవీన్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# మామిడి పండ్ల సీజన్ లో పండ్ల మార్కెట్ ని సందర్శించి మామిడి క్రయ, విక్రయాలు పరిశీలించిన మార్కెట్ కమిటీ పాలక వర్గం

**రైతులను కమిషన్ల పేరుతో ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవు**

**అధిక రసాయనాలు వాడిన వ్యాపారస్తుల లైసెన్సు రద్దు చేస్తాం**

**మామిడి సీజన్ లో అన్ని రకాల జాగ్రత్తలు, తగిన సౌకర్యాలు కల్పిస్తాం**

**మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి వెల్లడి**

ఎల్బీనగర్ 6 ఏప్రిల్ : మామిడిపండ్ల సీజన్ ను నేపథ్యంలో సోమవారం బాటసింగారంలోని గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ మామిడి క్రయవిక్రయాలను మార్కెట్ కమిటీ పాలకవర్గం అధికారులు సందర్శించి మామిడిపండ్ల వేలం పాటను పరిశీలించారు. ఈ సందర్భంగా గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూగత ఏడాది ఒక లక్ష నలభై వేల మెట్రిక్ టన్నుల దిగుబడి జరిగిందని, ఈ ఏడాది ఎక్కువ మొత్తంలో రావొచ్చని అంచనా వేస్తున్నామని చెప్పారు . మామిడి సీజన్ సందర్భంగా రైతులకు, వ్యాపారులకు, వినియోగదారులకు అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. రైతులకు ఇప్పుడు మంచి ధర వస్తుందని అన్నారు. అధిక కమీషన్ల పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేసిన వారికి రావాల్సిన బకాయిలు ఇవ్వకున్నా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా పండ్లను పండడానికి ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ అనుమతించిన ఇతనాల్ నే ఉపయోగించాలని, దానిని ఎక్కువ మొత్తంలో ఉపయోగించిన క్రిమినల్ కేసులు నమోదు చేపిస్తామని తెలిపారు. ప్రతి వారం మా పాలకవర్గం తిరిగి



పరిశీలిస్తామని చెప్పారు. ఎప్పటి కప్పుడు అధికారులను అప్రమత్తం చేస్తూ నిరంతరం తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాస్కర చారి, సభ్యులు బండి మధుసూదన్ రావు, మచ్చెందర్ రెడ్డి, గణేశ్ నాయక్, నరసింహ, రఘుపతి రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, అంజయ్య, వెంకటేశ్వర్లు గుప్తా, ఇబ్రహీం తో పాటు మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్ తో పాటు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# తార్నాకలో బీజేపీ చలివేంద్రం ప్రారంభం



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 6: నగరంలోని తార్నాక లేబర్ అడ్డాలో బీజేపీ నాయకుడు మల్లి కంటి వీరన్న ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిహెచ్ఎంసి మాజీ మేయర్, తెలంగాణ రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షురాలు బండ కార్తీక చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి కాలంలో కార్మికులు, సాధారణ ప్రజలకు చల్లని నీరు అందించేందుకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. సమాజ సేవలో బీజేపీ నాయకులు ముందుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండ చంద్రారెడ్డి, తార్నాక డివిజన్ ప్రెసిడెంట్ బండారి ఉపేందర్ యాదవ్, జిల్లా సెక్రటరీ శారద మల్లేష్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అనిత, సీనియర్ నాయకులు వేణు యాదవ్, బిక్షపతి, పోచయ్య యాదవ్, బీసీ నాయకులు సుక్క గణేష్ ముదిరాజ్, ప్రకాష్, సుబ్బారావు, ఎస్సీ



మోర్చా అధ్యక్షుడు కరుణాకర్, బండ శివారెడ్డి, రమాదేవి, మహేష్, చరణ్ రాజ్, మురళి, రజక సంఘం రాష్ట్ర నాయకులు కొన్నే సంపత్, రాజ్ కుమార్, లేబర్ అడ్డా నాయకులు ఆటో మల్లయ్య, రవి, వెంకన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 10న 'కార్మిక గర్జన'కు పిలుపు

## కార్మిక సమస్యలు పరిష్కరించాలి: టీజీఎస్ఆర్టిసి జేఏసీ

సికింద్రాబాద్, ఏప్రిల్ 6 (వార్త మిర్రర్): టీజీఎస్ఆర్టిసి జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో ఏప్రిల్ 10న లేబర్ కమిషనర్ కార్యాలయం వద్ద 'కార్మిక గర్జన' నిర్వహించనున్నట్లు జేఏసీ నాయకులు ప్రకటించారు. ఎంప్లాయీస్ యూనియన్ కేంద్ర కార్యాలయంలో జరిగిన అత్యవసర సమావేశంలో మాట్లాడుతూ, గత 7 సంవత్సరాలుగా ఆర్టీసి కార్మికుల సమస్యలు పరిష్కారం కాలేదని, ప్రభుత్వానికి పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చినా స్పందన లభించలేదని విమర్శించారు. ఆర్టీసి స్థలాలను ప్రైవేటుకు అప్పగించడం, బస్ భవన్‌లో భాగాన్ని ఆక్రమించే ప్రయత్నాలు, బదిలీలు, మల్టీ ట్రేడ్ సిస్టమ్ ద్వారా కార్మికులను అణగదొక్కే చర్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సమ్మె నోటీసు నేపథ్యంలో కార్మికుల్లో గందరగోళం సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, వాటిని తిప్పికొట్టి కార్మిక వర్గం ఐక్యంగా పోరాడుతుందని తెలిపారు. ఆర్టీసి ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయడం, ట్రేడ్ యూనియన్ల పునరుద్ధరణ, వేతన సవరణలు తదితర డిమాండ్ల పరిష్కారం కోసం సమ్మెకు



సిద్ధమని స్పష్టం చేశారు. లేబర్ కమిషనర్ తక్షణమే చర్చలు ప్రారంభించాలని, లేకపోతే ఏప్రిల్ 10న కార్యాలయాన్ని ముట్టడించి ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ చైర్మన్ ఎం. థామస్ రెడ్డి, కన్వీనర్ ఎం.డి. మౌలానా, కో-కన్వీనర్లు కత్తుల యాదయ్య, సుద్దాల సురేష్, బి. యాదగిరి పాల్గొన్నారు.


# ఇష్టారాజ్యంగా పేలుడు పదార్థాల వినియోగం



కల్వకుర్తి ఏప్రిల్ 6 వార్త మిర్రర్ ప్రతినిధి:- ఊర్కొండ మండల శివారులో సదరు రైతు పొలంలో విద్యుత్ థర్మల్ ప్లాంట్ ప్రాజెక్టు లో భాగంగా దాదాపు 12 ఫీట్లు వెడల్పు 18 ఫీట్ల ఎత్తులో భూమి అనుసరించి (పిల్లర్)ను ఎలాంటి అనుమతులు లేకుండా బ్లాస్టింగ్ చేస్తున్నారు. ఇలాంటి ప్రమాదకరమైన పేలుడు పదార్థాలను పోలీస,గనులు, భూగర్భశాఖ నుంచి ఎలాంటి లైసెన్స్‌లు తీసుకోకుండా నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారాజ్యంగా వినియోగిస్తున్నారు. ఊర్కొండ మండలలో పేలుడు పదార్థాల తో బ్లాస్టింగులు ఎదేచ్ఛగా కొనసాగిస్తున్నారు. లోకల్ నాయకుల అన్నదండలతో తెగబడుతున్నారు. అధికారులకు తెలిసి కూడా తెలియనట్టుగా వ్యవహరించడం పై పలు విమర్శలు వినిపిస్తున్నాయి.

## రైతన్నలకు నష్టాన్ని చేకూర్చే బ్లాస్టింగులు

బ్లాస్టింగ్ వల భూమి కనిపించి పోవడంతో నేలలో ఉన్న సూక్ష్మజీవులు నశిస్తాయి. ఇవే పంటలకు పోషకాలు అందించడంలో కీలకం. అవి లేకపోతే నేల శక్తి తగ్గిపోతుంది. భూమి నిర్మాణం దెబ్బతినడం వల్ల నేల పొరలు చిద్రం అవుతాయి. దీని వల్ల బోరు బావులు కూడుకపోయే ప్రమాదం వటిల్లుతుంది. మట్టిలో గాలి సమతుల్యత కూడా క్షీణిస్తుంది. పంటలకే కాకుండా మనుషుల ఆరోగ్యానికీ ప్రమాదం. దిగుబడి తగ్గి రైతుకు నేరుగా ఆర్థిక నష్టం వస్తుంది. పరిసర జీవ వ్యవస్థ నష్టంపాములు, పురుగులు, ఎలుకలు వంటి జీవులు చనిపోవడం లేదా పారిపోవడం జరుగుతుంది. ఇన్ని విధాలుగా నష్టాన్ని చేకూర్చే ఈ నిషేధిత బ్లాస్టింగ్ ను



వెంటనే ఆపివేయాలని రైతులు, ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు.

## పట్టించుకోని అధికారులు

పట్టించుకోవలసిన ఎమ్మార్వో, పోలీసులు చూసి చూడనట్టుగా వ్యవహరించడం పై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. పేలుడు పదార్థాలు అసాంఘిశక్తులకు చేరితే ప్రమాదకరమని తెలిసికూడా సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వదిలేశారనే విమర్శలు వినిపిస్తున్నాయి. పేలుడు పదార్థాలపై నిఘా కొరవడింది. గత కొన్ని రోజులుగా ఊర్కొండ మండల పరిధిలో నీ టాస్క్‌ఫోర్స్ పోలీసులు, గనులు, భూగర్భ శాఖ అధికారులు గ్రానైట్ క్వారీలో వినియోగించే పేలుడు పదార్థాలైన గన్‌పౌడర్ సరఫరా చేసే సమయంలో ఎంత కొనుగోలు చేశారు? ఎవరెవరికి? ఏ మేరకు విక్రయించారు? సమయం, తేదీతో సహా రికార్డులు నిర్వహించాల్సి ఉంటుంది. ఈ రికార్డులను పోలీసులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాల్సి ఉంటుంది. ఇంత పకడ్బందీగా నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని పట్టించుకోకపోవడంతో పేలుడు పదార్థాలతో ఇష్టారాజంగా వ్యవహరిస్తున్నారు. అధికారుల చర్యలు మాత్రం శూన్యంగానే కనిపిస్తున్నాయి



# నిరుపేద యువతి వివాహానికి చేయుతనదించిన రామాజీపేట గ్రామ ప్రజలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 6

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన పల్లికొండ లత నరేందర్ ల కూతురు వైశాలి యువతి వివాహానికి చేయుతగా ఆర్థిక సహాయం చేయాలనే ఉద్దేశంతో సోమవారం వివాహ సమయానికి గ్రామంలోని సేవా భావం ఉన్న ప్రజలు గ్రామ వాట్సఅప్ గ్రూప్ లో తెలుపగానే తమవంతుగా వారికి తోచినంత ఆర్థిక సాయం చేయగా మొత్తం 18516 రూపాయలు జమ చేసిన రూపాయలు సోమవారం రోజు వివాహ సమయానికి వారి కుటుంబ సమక్షంలో యువతికి అందించడం జరిగింది. అదే విధంగా గ్రామంలోని కొందరు యువకులు ఒక గ్రూప్ గా ఉండి వారు కూడా వైశాలి వివాహానికి 5000 రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఇందుకు యువతి వైశాలి, తల్లిదండ్రులు మాట్లాడుతూ నా కుటుంబ పరిస్థితులను చూసి నాకు సహాయం చేయాలని గొప్ప మనసుతో సహాయం చేసినటువంటి నా గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతున్నాను అని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో తమవంతుగా సహాయం చేసిన సేవా భావం ఉన్న గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# బీజేపీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

మహేశ్వరం వార్త మిర్రర్ ప్రతినిధి 06. ఈ రోజు నాగిరెడ్డి పల్లి గ్రామం, మహేశ్వరం లో బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటూ జండా ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా నాగిరెడ్డిపల్లి బూత్ అధ్యక్షులు కడల రాజు మాట్లాడుతూ ...దేశ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నమహానాయకుడు నరేంద్ర మోడీ గారి నాయకత్వంలోభారత దేశం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోంది.. ముఖ్య అతిథులు:- పాపాయ గౌడ్ -- జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు కె అనంతయ్య గౌడ్ -- జిల్లా నాయకులు మిద్దె సుదర్శన్ రెడ్డి -- జిల్లా ప్రధాన కార్యదర్శిటీ.యాదిష్ -- మండల అధ్యక్షులు దేశ్య నాయక్ -- రాష్ట్ర గిరిజన నాయకుడు యాదయ్య గౌడ్ -- జిల్లా నాయకులుమాధవ్ చారి -- జిల్లా కౌన్సిల్లర్కుండే వెంకటేష్ -- బీజేవైఎం జిల్లా నాయకులుమనోహర్ -- ఏసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ అధికార ప్రతినిధి అంగోత్ కృష్ణ నాయక్ -- ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు జి మాధవ్ -- ఏసీ మోర్చా మండల అధ్యక్షులు డి ఉప్పేందర్ -- మండల ప్రధాన కార్యదర్శి శ్రవణ్ గౌడ్ -- మండల ప్రధాన కార్యదర్శి గ్రామ నాయకులు .కే. కిషన్ నాయక్, మిద్దె చెన్నై రెడ్డి,మిద్దె సురేందర్ రెడ్డి,నందుపల్లి అరవింద్,అంగోత్ రాజేష్, మిద్దె శివ రెడ్డి,సురేందర్ చారి,టీ కృష్ణ, కడల కుమార్,జి సంపత్,రమేష్ నాయక్, అభినందన్,శ్రీకాంత్, గోపాల్, నవీన్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి కార్యకర్తకు హృదయపూర్వక అభినందనలు. జై భారత్ -- జై బీజేపీ

# బీజేపీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు



మహేశ్వరం వార్త మిర్రర్ ప్రతినిధి 06

ఈ రోజు భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మహేశ్వరం ప్రాంతంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పార్టీ జెండా ఆవిష్కరణ చేసి, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేశ్వరం ఎస్టీ మోర్చా అధ్యక్షులు అంగోత్ కృష్ణ నాయక్ .మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ దేశ సమగ్ర అభివృద్ధి, పేదల సంక్షేమం, యువతకు అవకాశాలు కల్పించడం, రైతుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతుందని చెప్పారు. పార్టీ సిద్ధాంతాలు "సబ్కా సాథ్ -- సబ్కా వికాస్ -- సబ్కా విశ్వాస్" అనే మహోన్నత లక్ష్యంతో ప్రజలకు సేవ చేయడమేనని ఆయన పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త సమాజంలో చివరి వ్యక్తి వరకు సేవా భావంతో పని చేయాలని పిలుపునిచ్చారు. అలాగే గిరిజనుల అభివృద్ధి, వారి హక్కుల పరిరక్షణ కోసం బీజేపీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. గిరిజన సమాజం అభివృద్ధి చెందితేనే దేశం మరింత బలంగా నిలుస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా అన్ని స్థాయి నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని, రాబోయే రోజుల్లో విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. "జనసేవే మా లక్ష్యం -- దేశాభివృద్ధే మా దారి"జై బీజేపీ! జై భారత్!



# కిష్టంపేట లో ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 6

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట లో బీజేపీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షులు, భూతు అధ్యక్షులు ఆడెపు సురేష్ గ్రామ నాయకులతో కలిసి సోమవారం పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆడెపు సురేష్ మాట్లాడుతూ దేశంలో ప్రధాని నరేంద్రమోదీ చేస్తున్న సబ్కా సాత్ సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్ మంత్రాన్ని సాకారం చేసేందుకు పార్టీ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మారుపాక రమేష్, 9వ వార్డు మెంబరు మ్యాకల రాజు, సీనియర్ నాయకులు నల్లాల మహేష్, పోతు మురళి, వంగ నరసయ్య, చల్ల నారాయణ గౌడ్, ఆడెపు దయాకర్, మధుక్రిష్ణ, మంగళరాపు శంకర్, ముల్క శ్రీనివాస్, భోగ సంతోష్ కుమార్, వంగ ముఖేష్, ఆడేపు వినోద్, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.